
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 12 | శుక్రవారం 9 జనవరి 2026 | పేజీలు : 4 | వెల : 3/-

## గత పాలకుడి పాలన..
## ప్రస్తుత పాలనను
# గమనించండి

- ఆయన బొమ్మలు సర్వే రాళ్లపై ముద్రించేందుకు రూ.660 కోట్లు ఖర్చు
- పట్టాదారు పాస్ పుస్తకాలపై ఆయన ఫోటో వేసుకోడానికి మరో రూ.22 కోట్లు
- సముద్రంలోకి వెళ్లే నీళ్ల విషయంలో రెండు రాష్ట్రాల మధ్య గొడవలు ఎందుకు?





**అంకుశం ప్రత్యేక ప్రతినిధి  రాయవరం**

ప్రభుత్వం ముద్రించిన పట్టాదారు పాస్ పుస్తకంతో మీ ఆస్తిపై మీకు పూర్తి భరోసా వస్తుంది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లా రాయవరం గ్రామంలో శుక్రారం ఏర్పాటు చేసిన మీ భూమి మీ హక్కు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో రైతులకు సీఎం పట్టాదార్ పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. రీసర్వే పూర్తి అయిన 6688 గ్రామాల్లోని భూములకు సంబంధించి 22.33 లక్షల పాస్ పుస్తకాలను సిద్ధం చేశాం. సర్వే చేసిన రికార్డులను మరోమారు తనిఖీ చేసి రైతులు చెప్పిన వివరాలు కూడా నమోదు చేసుకుంటున్నాం. ఈకేవైసీ పూర్తి అయ్యాకే పాస్ పుస్తకం ముద్రించి జారీ చేస్తాం. ఎక్కడా అవినీతి లేకుండా, పెత్తనం లేకుండా మీ భూమి మీ హక్కు పట్టాదారు పాస్ పుస్తకాలను గ్రామ సభ ద్వారా ఇస్తున్నాం. ఈ పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేసే విషయంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రజాప్రతినిధులు, అధికారులు బాధ్యత తీసుకోవాలి. క్షేత్రస్థాయి వరకూ రీసర్వే పూర్తైన గ్రామాల్లో పట్టాదారు పాస్ పుస్తకాల - మిగతా3లో








## మైనింగ్ రంగంలో
## ప్రపంచ దేశాలపై ఆధారపడే
# పరిస్థితిని మారుద్దాం

- క్రిటికల్ మినరల్స్ రంగంలో వేల్యూ యాడెడ్ పరిశ్రమలు రావాలి
- ఏపీ ఇసుక నిర్వహణ వ్యవస్థకు ‘ ఓఎఇఏ సిల్వర్ అవార్డు’ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం
- గుజరాత్‌లో నిర్వహించిన రాష్ట్రీయ ఖానిజ్ చింతాన్ షివిర్ 2026లో మంత్రి కొల్లు రవీంద్ర

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి  అమరావతి**

దేశానికి అవసరమైన క్రిటికల్ మినరల్స్ కోసం ప్రపంచంపై ఆధారపడకుండా ఇక్కడే తయారు చేసుకున్నపుడే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన స్వయం సమద్ధి, ఆత్మనిర్భర్ భారత్ నినాదం సాకారం చేసుకునే అవకాశం కలుగుతుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు - మిగతా3లో

## ఆరోగ్యాంధ్రప్రదేశ్ నిర్మాణంలో
# అంతా భాగస్వామ్యం కావాలి

- ఓపీ, ఐపీ, ఇతర సేవలు పెరిగాయి..
- రోగులు అధిక శాతం ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చేలా చేయగలిగాం
- డాక్టర్లు, మందులు, సిబ్బంది అందుబాటులో ఉంటున్నారు
- కింది స్థాయిలో 28శాతం అవినీతి ఉందని తెలుస్తోంది



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి  విజయవాడ**

ఆరోగ్యాంధ్రప్రదేశ్ నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఏపీ వ్యాప్తంగా అన్ని ఆస్పత్రుల సూపరింటెండెంట్‌లు, బోధనాస్పత్రుల ప్రిన్సిపాళ్లతో మంత్రి.. ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక సూచనలు చేశారు. మెరుగైన ఆరోగ్య సేవలు, నాణ్యమైన వైద్య, విద్య అందించాలని దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో వైద్య రంగంలో ప్రతికూలతలు ఎదుర్కొంటూనే సేవలందించాల్సి - మిగతా3లో

## 4 వారాల్లో పూర్తిస్థాయి
## డీజీపీ నియామక ప్రక్రియ
# పూర్తి చేయండి

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి  హైదరాబాద్**

తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. ఆయన నియామకాన్ని రద్దు చేయాలంటూ దాఖలైన మధ్యంతర పిటిషన్‌ను కొట్టివేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. రెగ్యులర్ డీజీపీ నియామకానికి సంబంధించిన ప్రక్రియను నాలుగు వారాల్లో ముగించాలని యూపీఎస్సీ, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. నియామక ప్రక్రియపై కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను వచ్చే నెల 5వ తేదీకి వాయిదా వేసింది. డీజీపీగా శివధర్ రెడ్డి నియామకాన్ని సవాల్ చేస్తూ సామాజిక కార్యకర్త ధన్ గోపాల్ ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం - మిగతా3లో



## ఆచారం, సంప్రదాయం..
# సంక్రాంతి

- సంక్రాంతి గొప్పదనాన్ని భావి తరాలకు తెలిపేలా పండుగ చేసుకుందాం
- కులాల మధ్య చిచ్చు పెడితే ఉపేక్షించను
- పిఠాపురం ప్రజల మధ్య డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- పలుకరిస్తూ ఆనందంగా ముందుకు సాగిన పవన్ కళ్యాణ్



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి  పిఠాపురం**

ఆచారం.. సంప్రాదాయం కలగలిపి సంక్రాంతి అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. తన నియోజకవర్గం పిఠాపురం ప్రజలని కలుసుకునేందుకు ఆయన శుక్రవారం పట్టణంలో క్షేత్ర స్థాయి పర్యటన చేపట్టారు. కాలినడకన ప్రజల వద్దకు వెళ్లి, వారితో ముచ్చటిస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పలువురి నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. పిఠాపురం ప్రజల నుంచి వచ్చిన అర్జీల పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకోవాలని అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా పిఠాపురం పట్టణ పోలీస్ స్టేషన్ ను పవన్ కళ్యాణ్ పరిశీలించారు. అనురాగాలకు నిలువటద్దాలు. వాటి మూలలను, గొప్పతనాన్ని ముందుకు తీసుకెళ్లాలి తప్ప - మిగతా3లో

# ఆరుగురు వైసీపీ ఎమ్మెల్యేలపై కఠిన చర్యలు



**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ శాసనసభలో నైతిక విలువల కమిటీ సమావేశం అయింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు సభా కార్యక్రమాలకు హాజరు కాకుండానే, అన్ని రకాల ప్రభుత్వ ప్రయోజనాలను పొందుతున్నారనే ఫిర్యాదులపై ఈ కమిటీ చర్చించింది. ఆంధ్రప్రదేశ్ శాసనసభ నిబంధనలను ధిక్కరిస్తూ, సభా కార్యక్రమాలకు గైర్హాజరవుతున్న ఆరుగురు వైసీపీ ఎమ్మెల్యేల తీరుపై ఎథిక్స్ కమిటీ సీరియస్ అయింది. శాసనసభ సమావేశాలకు రాకుండా పార్టీ నిర్ణయం పేరుతో బయటే ఉంటున్న ఈ ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ఖజానా నుండి అందే జీతాలు, టీఏ , డీఏ లను మాత్రం క్రమంతప్పకుండా తీసుకుంటున్నట్లు కమిటీ ప్రాథమికంగా గుర్తించింది. ప్రజాప్రతినిధులుగా ప్రజల గొంతుకను సభలో వినిపించాల్సిన బాధ్యతను విస్మరించి, కేవలం ఆర్థిక ప్రయోజనాల కోసం పదవులను వాడుకోవడం నైతికంగా నేరమని కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. స్పీకర్ కూడా ఈ విషయంలో అత్యంత కఠినంగా ఉండాలని భావిస్తున్నారు. సభకు రావడం అనేది ఎమ్మెల్యేల హక్కు మాత్రమే కాదు, అది వారి ప్రాథమిక బాధ్యత. ప్రజల సొమ్మును జీతాలుగా తీసుకుంటూ సభను బహిష్కరించడం శాసనసభను అవమానించడమే అని స్పీకర్ కార్యాలయ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. నిబంధనల ప్రకారం, స్పీకర్ అనుమతి లేకుండా వరుసగా 60 రోజుల పాటు సభకు హాజరుకాకపోతే సదరు సభ్యత్వంపై అనర్హత వేటు వేసే అధికారం సభకు ఉంటుంది. అయితే, ఇప్పుడు జీతాల రికవరీ , ఇతర కఠిన చర్యల దిశగా అడుగులు పడుతున్నాయి శాసనసభ నిబంధనల ప్రకారం ఎథిక్స్ కమిటీ స్పీకర్‌కు సిఫారసులు చేసే అవకాశం ఉంది. సభకు హాజరుకాని రోజులకు సంబంధించిన జీతాన్ని, అలవెన్సులను నిలిపివేయడం లేదా రికవరీ చేయడం, నిబంధనల ఉల్లంఘన తీవ్రతను బట్టి నిర్దిష్ట కాలం పాటు సభ నుండి సస్పెండ్ చేయడం, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ, నిరంతరం గైర్హాజరవుతున్న వారి సభ్యత్వాన్ని రద్దు చేయాలని సభకు నివేదించడం చేయవచ్చు. ప్రస్తుతం ఈ వ్యవహారంలో ఆ ఆరుగురు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసి, వివరణ కోరాలని కమిటీ నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. వారిచ్చే వివరణ సంతృప్తికరంగా లేకపోతే, రాబోయే అసెంబ్లీ సమావేశాల్లోనే వీరిపై కఠిన చర్యలు తీసుకునేలా స్పీకర్‌కు తుది నివేదిక సమర్పించనుంది. విపక్ష హోదా లేదన్న సాకుతో సభకు రాకుండా తప్పించుకుంటున్న ఎమ్మెల్యేలకు ఈ పరిణామం ఒక పెద్ద హెచ్చరికగా మారనుంది.

**చీలక తప్పదంటున్న యనమల**

వైఎస్ జగన్ అసెంబ్లీ కార్యకలాపాలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటిస్తే, వైసీపీ ఎమ్మెల్యేలు మాత్రం ఆయనకు తెలియకుండా రిజిస్టర్లో సంతకాలు చేయడం ఆ పార్టీలో అంతర్గత విభేదాలను ప్రతిబింబిస్తోందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ పరిణామాలు భవిష్యత్తులో వైసీపీలో చీలికకు దారితీయెచ్చని అభిప్రాయపడ్డారు. సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించేందుకు ప్రజలు వారిని ఎన్నుకుంటే సమావేశాలను బహిష్కరించడాన్ని ప్రజలు గమనించాలన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 190 (4) ప్రకారం అనర్హత వేటు పడుతుందనే భయంతోనే వారు ఇలా చేస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోందని వ్యాఖ్యానించారు.

# యాక్టివ్ పాలిటిక్స్‌కు జెంటిల్ మ్యాన్ గుడ్ బై



**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మృదుస్వభావిగా, వివాదరహితుడిగా పేరున్న బీజేపీ సీనియర్ నేత, కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు సంచలన నిర్ణయం తీసుకున్నారు. 2024 ఎన్నికల విజయం తర్వాత, తన రాజకీయ భవిష్యత్తుపై స్పష్టతనిస్తూ.. "ఇకపై ఎన్నికల్లో పోటీ చేయను.. రాజకీయాల నుంచి తప్పుకుంటా" అని ప్రకటించడం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. కేవలం తప్పుకోవడమే కాదు, తన కుటుంబం నుంచి కూడా ఎవరూ రాజకీయాల్లోకి రారని చెప్పడం ద్వారా ఆయన వారసత్వ రాజకీయాలకు తాము దూరమని స్పష్టం చేశారు.కామినేని శ్రీనివాసరావు మౌలికంగా రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి కాదు. ఆయన వృత్తి రీత్యా వైద్యుడు. లండన్ లాంటి ప్రదేశాల్లో ఉన్నత వైద్య విద్యను అభ్యసించిన ఆయన, తొలినాళ్లలో వైద్య సేవల్లోనే నిమగ్నమయ్యారు. అయితే, ఎన్టీఆర్ హయాం నుంచే ఆయనకు రాజకీయ ప్రముఖులతో, ముఖ్యంగా చంద్రబాబు నాయుడు, వెంకయ్య నాయుడు వంటి అగ్రనేతలతో సన్నిహిత సంబంధాలు ఉండేవి. ఆ సాన్నిహిత్యం, ప్రజాసేవ చేయాలనే తపన ఆయన్ని ప్రత్యక్ష రాజకీయాల వైపు నడిపించింది. 2014 ఎన్నికలు కామినేని రాజకీయ జీవితంలో అత్యంత కీలకమైనవి. అప్పటి టీడీపీ-బీజేపీ పొత్తులో భాగంగా కైకలూరు నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన ఆయన ఘన విజయం సాధించారు. ఆ విజయంతో చంద్రబాబు మంత్రివర్గంలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఒక డాక్టర్‌గా వైద్య శాఖ మంత్రి పగ్గాలు చేపట్టడం ఆయనకు బాగా కలిసొచ్చింది. ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతం, ఎన్టీఆర్ వైద్య సేవ వంటి పథకాల అమలులో ఆయన తనదైన ముద్ర వేశారు. కామినేని శ్రీనివాసరావు రాజకీయ నిబద్ధతకు 2018 ఒక ఉదాహరణగా నిలిచింది. అప్పట్లో ఏపీకి ప్రత్యేక హోదా విషయంలో కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంపై నిరసనగా టీడీపీ కూటమి నుంచి బయటకు వచ్చింది. చంద్రబాబుతో వ్యక్తిగతంగా మంచి స్నేహం ఉన్నప్పటికీ, పార్టీ నిర్ణయానికి కట్టుబడి కామినేని మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆ సమయంలో ఆయన చేసిన ఉద్వేగభరిత ప్రసంగం అసెంబ్లీలో అందరినీ ఆకట్టుకుంది. తాజా ప్రకటనలో ఆయన చెప్పినట్లుగా.. 2019 తర్వాత ఆయన క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉండాలని భావించారు. కానీ, 2024 ఎన్నికల సమయంలో మళ్లీ పొత్తులు కుదరడం, స్థానికంగా ప్రజలు, పార్టీ శ్రేణులు, అధినాయకత్వం ఒత్తిడి తేవడంతో ఆయన పోటీ చేయక తప్పలేదు. అయితే, ఈసారి ప్రజలు ఆయనకు ఊహించని మెజారిటీని కట్టబెట్టారు. కూటమి అభ్యర్థిగా కైకలూరు నుంచి భారీ ఆధిక్యంతో గెలుపొందారు. ఈ గెలుపు ఆయన వ్యక్తిగత ఇమేజ్‌కి నిదర్శనం. తాజాగా ఆయన చేసిన ప్రకటనలో ఒక పరిణతి కనిపిస్తుంది. పదవులను పట్టుకుని వేలాడకుండా, గెలిచినప్పుడే గౌరవంగా తప్పుకోవాలనే ఆయన నిర్ణయం అభినందనీయం. "రాజకీయాలకు అతీతంగా పని చేసి పేరు తెచ్చుకుంటా" అని ఆయన చెప్పడం, రాబోయే రోజుల్లో ఆయన పూర్తిస్థాయిలో సామాజిక సేవా కార్యక్రమాలపై దృష్టి సారించనున్నారని స్పష్టం చేస్తోంది. రాజకీయాల నుంచి తప్పుకుంటానన్నంత మాత్రాన పాలనలో అలసత్వం ఉండదని ఆయన తేల్చిచెప్పారు. కైకలూరులో అక్రమాలు, అన్యాయాలు జరిగితే సహించేది లేదని, చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించడం ద్వారా తన అధికారిక బాధ్యతలను గుర్తుచేశారు. ఇక, సంక్రాంతి పండుగ వేళ జూదాలు వద్దు సంప్రదాయ క్రీడలే ముద్దు అని పిలుపునివ్వడం, యువత పెడదోవ పట్టకుండా ఆయన చూపిస్తున్న శ్రద్ధకు అద్దం పడుతోంది. మొత్తానికి, సౌమ్యుడిగా, 'జెంటిల్ మ్యాన్ పొలిటీషియన్'గా పేరు తెచ్చుకున్న కామినేని శ్రీనివాస్.. తన తాజా నిర్ణయంతో మరోసారి విలువల రాజకీయాలకు ప్రాధాన్యతనిచ్చినట్లయింది.

# అనకాపల్లిపై పట్టు కోసం




**విశాఖపట్టణం :** సీఎం రమేష్. తెలుగు స్టేట్స్‌లో పాపులర్ లీడర్. గతంలో టీడీపీలో ఉన్నా..ఇప్పుడు బీజేపీలో ఉన్నా..ఆయన స్టైలే వేరు. లాబీయింగ్ చేయడంలో ఆయన తర్వాతే ఎవరైనా అన్న పేరుంది. కడప జిల్లాకు చెందిన సీఎం రమేశ్ ప్రస్తుతం బీజేపీ తరుపున అనకాపల్లి ఎంపీగా ఉన్నారు. గత ఎన్నికల వరకు సీఎం రమేశ్ ప్రత్యక్ష ఎన్నికల్లో గెలిచింది లేదు. రాజ్యసభకు నామినేట్ అవుతూ పెద్దల సభకు వెళ్లే వారు. గత ఎన్నికల్లో అదును చూసి మరి..కూటమి ఊపులో నామినేట్ పదవులకు స్వస్తి చెప్పి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి గెలిచారు. కడప జిల్లా నుంచి వచ్చి అనకాపల్లిలో ఎంపీ ఏంటీ.. అంటూ మొదట కొందరు విమర్శలు చేసినా, సీఎం రమేశ్‌కు వచ్చిన మెజార్టీ చూశాక అప్పట్లో అందరూ షాక్ అయ్యారట. ఫస్ట్ టైమ్ డైరెక్ట్ ఎలక్షన్స్‌లో ఎంపీగా పోటీ గెలిచిన..సీఎం రమేశ్ తన పొలిటికల్ ఫ్యూచర్‌పై డెప్త్‌గా ఫోకస్ పెట్టారట. ప్రజలతో నిత్యం టచ్‌లో లేకపోతే లాంగ్ టర్మ్ పాలిటిక్స్ చేయడం కష్టమని భావించి అనకాపల్లి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్నారట. అనకాపల్లిని తన పర్మినెంట్ సీటుగా చేసుకునే ప్లాన్ చేస్తున్నారట. ఇకపై తన రాజకీయ క్షేత్రం అనకాపల్లే అంటూ అనుచరులకు సంకేతాలు ఇస్తున్నారట సీఎం రమేష్. చంద్రబాబుకు కుప్పం, జగన్‌కు పులివెందుల తరహాలో సీఎం రమేశ్ అంటే అనకాపల్లి అనేలా గ్రౌండ్ వర్క్ చేసుకుంటూ పోతున్నారట. తనకంటూ ఓ పర్మినెంట్‌గా ఓ సీటు లేకపోతే ఎన్నికలు వచ్చిన ప్రతీసారి నియోజకవర్గాన్ని వెతుక్కోవడం, అక్కడ అంతా సెట్ చేసుకోవడం కష్టమైన పని అని భావిస్తున్నారట. అందుకే అనకాపల్లి ప్రజల మనసును గెలచుకునేలా పనిచేసి..తన సీటును పదిలం చేసుకోవాలని ప్లాన్ చేస్తున్నారట. సీఎం రమేశ్ అనకాపల్లిపై ఫోకస్ పెట్టడానికి రాజకీయ, సామాజిక, ఆర్థిక కారణాలు చాలానే ఉన్నాయన్న టాక్ వినిపిస్తోంది. అనకాపల్లిలో బీసీ ఓటర్లు అత్యధికం. బీసీలు ఎవరి పక్షనా ఉంటే వారికే పట్టం. సీఎం రమేశ్ సామాజిక వర్గానికి చెందిన ఓట్లు కూడా అధికంగానే ఉన్నాయి. టీడీపీకి అనకాపల్లి కంచుకోట. ఇక్కడైతే తనకు ఎలక్షన్ చేయడం చాలా ఈజీ అని సీఎం రమేశ్ భావిస్తున్నారట. అందుకే అనకాపల్లిని తన సొంత, శాశ్వత నియోజకవర్గంగా చేసుకునే ఎత్తుగడ వేస్తున్నారట. క్యాంప్ ఆఫీస్ పెట్టి నిత్యం ప్రజలకు తన తరుపున..అధికారులు, అనుచరులు అందుబాటులో ఉండేలా చూస్తున్నారట. తరుచూ నియోజవకర్గంలో పర్యటిస్తూ..శుభకార్యాలు, పరామర్శలు ఉంటే నేరుగా సీఎం రమేశే హాజరవుతున్నారట. ఆయన అందుబాటులో లేకపోతే, తన సోదరుడు లేకపోతే కుమారుడు నియోజకవర్గ వ్యవహారాలు చూసుకుంటున్నారట. అయితే అనకాపల్లి జిల్లాలో అర్సలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, బల్క్ డ్రగ్ పార్కు, డేటా సెంటర్, గ్రీన్ ఎనర్జీ, ఫార్మా ప్రాజెక్టులు రానున్నాయి. ఇవన్నీ కేంద్ర ప్రభుత్వ అనుమతులుతో రావాల్సినవే. ఈ ప్రాంత అభివృద్ధికి తన వంతు చేస్తున్న కృషిని కూడా సీఎం రమేశ్ గట్టిగానే ప్రచారం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే అనకాపల్లి అంటే సీఎం రమేష్ అని గుర్తుకొచ్చేలా ఎత్తులు వేస్తున్నారనే టాక్ ఇటీవల ఊపందుకుంది. అయితే ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎన్నికలప్పుడు లోకల్, నాన్ లోకల్ స్లోగన్ బలంగా వినిపిస్తుంటుంది. ప్రత్యర్థులు, సొంత పార్టీలో ఉండే ఆశవాహులు వాడే లోకల్, నాన్ లోకల్ వెపన్‌ను సీఎం రమేష్ ఎలా ఫేస్ చేస్తారో చూడాలి.

## గత పాలకుడి పాలన..

## ప్రస్తుత పాలనను గమనించండి

-మొదటిపేజీ తరువాయి

పంపిణీ జరగాలి. ఓ యజ్ఞం తరహాలో ఈ పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు, భూ యజమానులకు అందించాలని కోరుతున్నాం. జారీ అయిన పాస్ పుస్తకాల్లో తప్పులు దొర్లితే నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. గత పాలకుడు రూ.660 కోట్ల రూపాయలు సర్వే రాళ్లపై బొమ్మలు ముద్రించడానికి ఖర్చు పెట్టాడు. పట్టాదారు పాస్ పుస్తకాలపై ఆయన ఫోటో వేసుకోడానికి రూ.22 కోట్లు. 77 లక్షల సర్వే రాళ్లపై అతని ఫోటో వేయించుకున్నారు. వాటన్నిటినీ సరి చేయించాం. ఆర్వోఆర్, ఎఫ్ లైన్ లాంటి రికార్డులను ప్రక్షాళన చేస్తున్నాం. బలవంతంగా 22ఏ జాబితాలో పెట్టేసిన భూములను నిషేధిత జాబితా నుంచి తొలగిస్తున్నాం. ఇప్పుడు మళ్లీ రీసర్వే చేసి 6688 గ్రామాల్లో గ్రామసభలు కూడా నిర్వహించాం. గుంతలు లేని రహదారులుగా రోడ్లను తయారు చేస్తున్నాం. వాడపల్లి, కాత్రేని కోన, భీమవరం, నల్లజర్ల, మేదునూరు, ముమ్మిడివరం, మొగల్తూరు, పాలకొల్లు, గంగాలకురవు అగ్రహారం, పుల్లేటి కుర్రు ప్రభల ద్వారా మన సంస్కృతి పరిఢవిల్లుతోంది. సముద్రంలోకి వెళ్లే నీళ్ల విషయంలో రెండు రాష్ట్రాల మధ్య గొడవలు ఎందుకు? నీళ్లు వద్దు గొడవలే కావాలని కొందరు బయల్దేరారు. కొందరు రాయలసీమ ఎత్తిపోతల అంటూ వివాదాలు సష్టించే ప్రయత్నం చేస్తున్నారు. నాకు గొడవలు కాదు తెలుగు జాతి ప్రయోజనాలు కావాలి. పోలవరం పూర్తి అయితే నీళ్లు తెలంగాణా రాష్ట్రం కూడా వాడుకునే అవకాశం ఉంటుందని సీఎం చంద్రబాబు అన్నారు.

## ఆచారం, సంప్రదాయం.. సంక్రాంతి

-మొదటిపేజీ తరువాయి

కోడిపందాలు, పేకాట, ఇతర జూదాలను కాదని అన్నారు. మన మూలలను మనం మరిచిపోతే సంస్కృతి దారి తప్పుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంక్రాంతి నుంచిం కోడిపందాల్లో కోట్ల రూపాయలు చేతులు మారాయి అనే మాటలు పోవాలని, శ్రమైక జీవన సౌందర్యానికి సంక్రాంతి వేదిక కావాలని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పిఠాపురం చాలా కీలకమైన శక్తి పీఠం. శ్రీపాద శ్రీవల్లభుడు వెలసిన నేల ఇది. ఏ రోజు కూడా సినిమాల్లో నటించాలి, రాజకీయాల్లో పోటీ చేయాలని అనుకోలేదు. అలాగే పిఠాపురం నుంచి పోటీ చేస్తానని కలలో కూడా ఊహించలేదు. అంతా ఆ భగవంతుడి సంకల్పం అన్నారు.

## ఆరోగ్యాంధ్రప్రదేశ్ నిర్మాణంలో

## అంతా భాగస్వామ్యం కావాలి..

-మొదటిపేజీ తరువాయి

ఉంటుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఓపీ, ఐపీ, ఇతర సేవలు గతంతో పోలిస్తే 12శాతం పెరిగాయని చెప్పుకొచ్చారు. రోగులు అధిక శాతం ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చేలా చేయగలిగామని వ్యాఖ్యానించారు. డాక్టర్లు, మందులు, సిబ్బంది అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. కింది స్థాయిలో 28శాతం అవినీతి ఉందని తెలుస్తోందన్నారు. పారిశుద్ధ్యంలో ఇంకా మార్పు రావాల్సి ఉందని తెలిపారు. బోధనాస్పత్రుల్లో అనుమతించిన బెడ్లు 500 వరకూ ఉంటున్నాయని వివరించారు. ఆస్పత్రుల్లో రోగులకు సరిపడా మంచాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆస్పత్రుల్లోనూ మార్పులురావాల్సి ఉందని చెప్పుకొచ్చారు. వాట్సాప్ గవర్నెన్స్‌లో వైద్య సేవలు అందుబాటులోకి రావాల్సి ఉందని తెలిపారు. ~ాదీనూా యాప్ ఐడీ జనరేట్ చేసేలా చూడాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు.

**క్షేత్రస్థాయిలో సూపరింటెండెంట్‌లు ఉండాలి..**

చాలాచోట్ల ఖీమీలు లేకపోవడం ప్రధాన అంశంగా కనిపిస్తోందని అన్నారు. సూపరింటెండెంట్‌లు, అడ్మినిస్ట్రేషన్ మధ్యలో సరైన కోఆర్డినేషన్ ఉండట్లేదని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. అనంతపురంలోని ఆస్పత్రుల్లో చాలా అంశాల్లో లోపాలు తన దృష్టికి వస్తుంటాయని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో సూపరింటెండెంట్‌లు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రిడిక్టివ్, ప్రివెంటివ్ వెల్‌నెస్ వైపు ప్రభుత్వ వైద్యులు అందరూ ఆలోచించాలని కోరారు. ఆరు నెలలు సెకండరీ ఆస్పత్రుల్లో, ఆరు నెలలు బోధన ఆసుపత్రుల్లో పని చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సొంతూళ్లలో పని చేయాలని చూసేవారు అటెండెన్స్ తప్పించుకోవాలని చూస్తున్నారని అన్నారు. కొత్త బోధనాస్పత్రులకు ఇంకా నిర్మాణమే మొదలవలేదని చెప్పుకొచ్చారు. ఎ×మీని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీగా చేయాలంటే రూ.1000 కోట్లు కావాలని అన్నారు. గత జగన్ ప్రభుత్వంలో అభివృద్ధి పనులు ఏమీ చేయలేదని.. ఇప్పుడు అన్నీ కావాలంటే కొంత సమయం పడుతుందని తెలిపారు. 2047 నాటికి వికసిత భారత్ సాధించాలంటే ప్రధాన భూమిక డాక్టర్లదేనని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

**ఆస్పత్రుల పరిస్థితి మారాల్సి ఉంది: సౌరభ్ గౌర్**

మూడు నెలల్లో ఆస్పత్రుల పరిస్థితి మారాల్సి ఉందని ఏపీ వైద్య ఆరోగ్య శాఖ సెక్రెటరీ సౌరభ్ గౌర్ సూచించారు. ఆరు నెలల్లో అత్యుత్తమ ఆస్పత్రులుగా మారాలని పేర్కొన్నారు. సంజీవనిలో పౌరులకు ఇచ్చే సేవలు తెలియాలని చెప్పుకొచ్చారు. అన్ని ప్రభుత్వ ఆస్పత్రులకు లక్షకు పైగా రోగులు వస్తారని అన్నారు. ఆక్సిజన్ సప్లై, ఇతర సదుపాయాలు ప్రైవేటు సెక్టార్ నుంచి వినియోగిస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవ విషయంలోనూ ప్రైవేటు ఆస్పత్రులు పని చేస్తున్నాయని వివరించారు.

**ఉద్యోగులకు ప్రొమోషన్లు..**

ఏపీ వ్యాప్తంగా మొత్తం ఆస్పత్రుల్లో ఇప్పటి వరకూ.. 144శాతం ఔట్ పేషెంట్ సేవలు అందించామని చెప్పారు. ఈ నెలాఖరులోగా అన్ని రకాల స్థాయిల్లోని ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పిస్తామని చెప్పుకొచ్చారు. 140శాతం సర్జరీలు మన ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరిగాయని వివరించారు. పిల్లల డెలివరీలు అన్ని ఆస్పత్రుల్లో పెంచాల్సి ఉందని తెలిపారు. ~ాదీనూా యాప్ పూర్తి స్థాయిలో డౌన్‌లోడ్ అయ్యేలా చూడాలని సూచించారు. ఇప్పటి వరకూ 96 శాతం మంది ~ాదీనూా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారని వెల్లడించారు. మరమ్మతులు చేయాల్సిన పరికరాలను వెంటనే చేయించాలని చెప్పుకొచ్చారు. నెల రోజుల్లో అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని అన్నారు. పారిశుద్ధ్యం, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్, వీల్ ఛైర్లు, స్ట్రెచర్లు, పడకలు.. అన్నీ మారాలని సౌరభ్ గౌర్ సూచించారు.

## మైనింగ్ రంగంలో ప్రపంచ దేశాలపై ఆధారపడే

## పరిస్థితిని మారుద్దాం

-మొదటిపేజీ తరువాయి

రవీంద్ర పేర్కొన్నారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జాతీయ మైనింగ్ మంత్రుల కాన్ఫరెన్స్ రాష్ట్రీయ ఖానిజ్ చింతాన్ షివిర్ 2026లో కేంద్ర గనులు, బొగ్గు శాఖ మంత్రి వర్యులు జి.కిషన్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో కొల్లు రవీంద్ర మంత్రి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన సమయంలో, మైనింగ్ రంగం అనేక సవాళ్లు ఎదురయ్యాయి. గనుల శాఖ సామరా-ధ్యన్ని పెంచడంతో పాటుగా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూనే ఆదాయం పెందచేందుకు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నాం. 202526 ఆర్థిక సంవత్సరంలో 41 ప్రధాన ఖనిజ బ్లాకులకులను జారీ చేశాం. 10 ప్రధాన ఖనిజ బ్లాకులను విజయవంతంగా వేలం నిర్వహించాం. 2015 తర్వాత ఒక ఆర్థిక సంవత్సరంలో ఇంత మొత్తంలో వేలం నిర్వహించడం ఇదే. ఏప్రిల్ 2025లో 'ఆంధ్రప్రదేశ్ మైనర్ మినరల్ పాలసీ'ని తీసుకొచ్చాం. ఇందులో భాగంగా.. వేలం మరియు దరఖాస్తు విధానం ఒకేసారి అమలు చేయడం, ప్రీమియం చెల్లింపులకు వాయిదా పద్ధతి, లీజు కాలపరిమితి పెంపు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పెనాల్టీ కేసుల కోసం 'వన్‌టైమ్ సెటిల్మెంట్' విధానం, ఆన్ లైన్ ద్వారా లీజు ప్రక్రియ మొత్తం నిర్వహించడం, వ్యర్థ పదార్థాల పునర్వినియోగానికి ప్రోత్సాహకాలు అందించడం వంటి సంస్కరణలు తీసుకొచ్చాం. రాష్ట్ర స్థూల విలువ జోడింపులో మైనింగ్ రంగం వాటా 1.83 శాతం నుండి 2.41 శాతానికి పెరిగింది. ఇది ఖనిజ అభివద్ధిలో ప్రభుత్వ పారదర్శకమైన విధానాలకు నిలువుటద్దం. ఈ నేపథ్యంలో, మైనింగ్ రంగంలో జాతీయ ప్రాధాన్యతలను కూడా గుర్తించాల్సిన అవసరం ఉంది. 'నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్' రెన్యూవబుల్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ మొబిలిటీ, ఎలక్ట్రానిక్స్ మరియు రక్షణ రంగాలకు అవసరమైన ఖనిజాలపై భారతదేశం దష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అంతర్జాతీయంగా క్రిటికల్ మినరల్స్ సరఫరాలో ప్రస్తుతం చైనా అగ్రస్థానంలో ఉంది. అందువలన మన దేశంలో ఉన్న అపారమైన ఖనిజ వనరులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా దేశీయంగా మైనింగ్ నిర్వహణ, ప్రాసెసింగ్ మరియు విలువ జోడింపు ప్రక్రియలపై దష్టి పెట్టడం అత్యంత అవసరం అని అన్నారు.

# అలరించిన విద్వాన్ మల్లాది సూరిబాబు బృందం గాత్ర సంగీత కచేరి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్:** శ్రీ శారదా సంగీత కళా సమితి అనపర్తి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 27వ శ్రీ త్యాగరాజ స్వామి వారి ఆరాధన ఉత్సవాలు స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో ఈరోజు కార్యక్రమంగా కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత ఆకాశవాణి విజయవాడ కేంద్ర విద్వాంసులు కళారత్న విద్వాన్ మల్లాది సూరిబాబు బృందం గాత్ర సంగీత కచేరి చేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా కర్ణాటక సంగీత కృతులను ఆలాపించి ఆహూతులను అలరింపచేసారు. వినసొంపైన లలితసంగీత గీతాలతో ప్రేక్షకులకు రేడియో జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చారు. శ్రీ ధూళిపాళ సాయి దీక్షితులు, శ్రీ ఎస్.ఆర్. వినయ్ సహకార గానం అందించగా విద్వాన్ మావుడూరి సత్యనారాయణ శర్మ వాయులీనంపై, విద్వాన్ మండపాక రవి మృదంగంపై విద్వాన్ సరస్వతుల హనుమంత రావు ఘటంపై వాయిద్య సహకారం అందించారు. ఈ కార్యక్రమం కీవశేవ జి. శ్రీనివాసరావు జ్ఞావ



వారి సతీమణి శ్రీమతి లక్ష్మీదేవి వారి సౌజన్యంతో నిర్వహించుకోవడం జరిగింది. శ్రీమతి లక్ష్మీదేవి, ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ సత్తి తాతారెడ్డి (తాతన్న) జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంతో నేటి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమానంతరం విద్వాన్ శ్రీ మల్లాది సూరిబాబు, వారి బృందాన్ని శ్రీమతి లక్ష్మీదేవి, ముఖ్య అతిథి



సత్తి తాతారెడ్డి (తాతన్న) సత్కరించారు.

ఈ కార్యక్రమానికి సంగీత ప్రియులు విశేషంగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు శ్రీ తమలంపూడి చిన ఆదిరెడ్డి, ఉపాధ్యక్షులు నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి ఇతర సమితి సభ్యులు పాల్గొన్నారు.

# ఒంగోలు జాతి ఎడ్లు, తోమాకు ప్రత్యేక అనుబంధం..

- పరిటాల సునీత
- ఆకుతోటపల్లిలో మేలు జాతి లేగ దూడల ప్రదర్శన, పాల దిగుబడి పోటీలు
- ఆవులు, గేదెలు, దూడల్ని చూసి పాతరోజులు గుర్తు చేసుకున్న ఎమ్మెల్యే

**అంకుశం న్యూస్ అనంతపురం జనవరి 9:** ఒంగోలు జాతి ఎడ్లు, పాడితో మా కుటుంబానికి ప్రత్యేకమైన అనుబంధం ఉందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం సమీపంలోని ఆకుతోటపల్లి వద్ద పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో 3రోజులుగా సాగుతున్న మేలు జాతి లేగ దూడల ప్రదర్శన, జిల్లాస్థాయి పాల దిగుబడి పోటీలను ఆమె అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణతో కలసి వీక్షించారు. ముందుగా ఎమ్మెల్యే సునీతకు, అంబికా లక్ష్మీనారాయణ గారికి స్థానికులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. రంగు రంగుల ముగ్గుల వేసి.. ఎమ్మెల్యేకి, ఎంపికి స్వాగతం పలికారు. అనంతరం అక్కడ ప్రదర్శనలను తిలకించారు, ఆవులు, దూడలు, గేదలను చూస్తూ తన పాత రోజులను గుర్తు చేసుకున్నారు. ఆ తర్వాత ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో పాటు విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. రాయలసీమ జిల్లాల్లోనే మొట్టమొదటిసారిగా జిల్లాస్థాయి పాల పోటీలను అనంత పాలధార పేరుతో ఆకుతోటపల్లి నిర్వహించారు. ఈనెల 7, 8 తేదీల్లో పాల పోటీలు అలాగే శుక్రవారం ఉచిత గర్భకోస వ్యాధుల చికిత్స శిబిరం, దూడల ప్రదర్శన ఏర్పాటు చేశారు. పాల పోటీలో పాల్గొనే పశువులని



మూడు విభాగాలుగా విభజించి మొదటి బహుమతి రూ. 15వేలు, 2వ బహుమతి రూ. 10వేలు 3వ బహుమతి రూ. 5వేల రూపాయలుగా నిర్ణయించారు. విజేతలను బహుమతులు ప్రధానం చేసిన అనంతరం ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ వెంకటాపురంలోని తమ నివాసంలో ఒంగోలు జాతి ఎడ్లు ఉండేవని.. వాటితో నా భర్త పరిటాల రవితో పాటు మాకుటుంబానికి ప్రత్యేకమైన అనుబంధం ఉండేదన్నారు. అప్పట్లో గేదెలు, ఆవులు కూడా చాలా ఉండేవన్నారు. రోజుకు 70 లీటర్ల పాలు ఉత్పత్తి చేసే వారమని గుర్తు చేసుకున్నారు. ఇలాంటి కార్యక్రమం రాప్తాడు నియోజకవర్గంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని.. దీని వలన పాడి రైతులలో పోటీ తత్వం పెరిగి మెరుగైన పశుపోషణ పట్ల ఉత్సాహం చూపిస్తారన్నారు. గతంలో రాష్ట్రస్థాయి పోటీలు మండపేటలో నిర్వహించినప్పుడు ఒక బర్రె 22 లీటర్ల పాల దిగుబడితో రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి సంపాదిస్తే.. ఈసారి అనంతపురం జిల్లా పాల పోటీలలో గేదె 24 లీటర్ల పాల దిగుబడి సాధించి మొదటి స్థానంలో నిలవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అయితే ప్రతి పాడి రైతు తమ పశువులకు





కచ్చితంగా ఇన్సూరెన్స్ చేయించుకోవాలన్నారు. ఒక్కోసారి అనుకోని సంఘటన ఏదైనా జరిగితే నష్టపోకుండా ఇది ఎంతగానో దోహదపడుతుందన్నారు. పాల దిగుబడిలో శింగనమల మండలం చక్రాయపేటకు చెందిన మధుసూదన్ అతని భార్య సాఫ్ట్ వేర్ ఉద్యోగాన్ని వదులుకొని వచ్చి పాడిలో విజయం సాధించారన్నారు. ఇలాంటి వారు నేటి తరం యువ రైతులకు ఆదర్శంగా నిలుస్తారన్నారు. చదువుకున్న వారంతా ఉద్యోగాలంటూ వెళ్లిపోవడం ఓ వైపు ఆనందంగా ఉన్నా.. చదువుకున్నప్పటికీ వ్యవసాయం, పాడిని యువత మరవకూడదని ఎమ్మెల్యే సునీత సూచించారు....

## పేరా రామచంద్రపురం హైస్కూల్ లో సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న విద్యార్థులు

- హైస్కూల్ లో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జనవరి:** పేరా రామచంద్రపురం హైస్కూల్ లో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు విద్యార్థినుల రంగవల్లులు కోలాటం, పతంగుల పోటీలు, విచిత్ర వేషధారణలు, సాంప్రదాయ పిండి వంటల ప్రదర్శన, భోగిమంటలుతో చక్కటి విన్యాసాలు చేసి ముందస్తు సంక్రాంతి సంబరాలను జయప్రదం చేశారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ శీల జయరామ్ ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఎస్వీఐటీకి బ్రిడ్జ్2025 సదస్సులో ప్రత్యేక గుర్తింపు




**రాప్తాడు, అంకుశం న్యూస్ జనవరి 9:** విజయవాడలో ఇటీవల నిర్వహించిన బ్రిడ్జ్2025 సదస్సులో అనంతపురం జిల్లాలోని శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ప్రత్యేక గుర్తింపు పొందిందని కరస్పాండెంట్ వీబీఆర్ శర్మ, చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ వెన్నపూస రవీంద్రారెడ్డి అన్నారు. వారు ఎస్వీఐటిలో మాట్లాడుతూ.. ఐసీటీ అకాడమీ, సీఎన్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కార్యక్రమాలలో కళాశాల చురుకైన భాగస్వామ్యానికి గుర్తింపుగా ఈ అవార్డు లభించిందన్నారు. ఈ అవార్డును కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కె. సత్యవర్ధన్ రెడ్డి స్వీకరించారు. ఐబీఎం స్కిల్స్ బిల్డ్ సహకారంతో కళాశాల యాజమాన్యం బీ.టెక్ విద్యార్థుల కోసం నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తోందన్నారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులకు పరిశ్రమలకు అవసరమైన ఆధునిక నైపుణ్యాలు, ఉద్యోగావకాశాలకు అనుగుణంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇండస్ట్రీ అకాడమీ సహకారాన్ని మరింత బలోపేతం చేస్తూ, భవిష్యత్తుకు సిద్ధమైన విద్యార్థులను తయారు చేయడమే కళాశాల ప్రధాన లక్ష్యమన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న అధ్యాపకులు, నిర్వాహక బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎం.డి. వెన్నెపూస రమాకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ టి. విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ల్యాబ్ కు ఫ్రిజ్ బహుకరణ



**అంకుశం న్యూస్ ధర్మవరం జనవరి 9:** ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల సైన్స్ ల్యాబ్ కు ఫ్రిజ్ సమస్య వుంది. ఈ విషయం తెలుసుకుని ధర్మవరం దత్తాత్రేయ సిల్క్స్ అధినేత దత్త శివ శుక్రవారం ఈ కళాశాల కు రూ 15,000 విలువ కల ఫ్రిజ్ బహుకరించారు. అందుకు కళాశాల ప్రిన్సిపాల్ ఎమ్. వనిత వాణి, కళాశాల కమిటీ తరుపున బండి వేణుగోపాల్, అధ్యాపకులు ప్రభాకర్,రామాంజనేయ రెడ్డి, మల్లికార్జున, తదితరులు దాత దత్త శివ కు కృతజ్ఞతలు తెలియజేసారు.

## ఘనంగా వంశీ కృష్ణ విద్యాలయం లో సంక్రాంతి సంబరాలు!

- పాఠశాల వ్యవస్థాపకులు బీరే గోపాల కృష్ణ



**అంకుశం న్యూస్ ధర్మవరం జనవరి 9:** పట్టణంలోని వంశీకృష్ణ నోబుల్ స్కూల్ మెయిన్ బ్రాంచ్ నందు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విద్యార్థులు ఉపాధ్యాయుల నడుమ సంబరాలను అంగరంగా వైభవంగా జరుపుకోవడం జరిగిందని పాఠశాల వ్యవస్థాపకులు బీరే గోపాలకృష్ణ, కరెస్పాండెంట్ బీరే వంశీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత గాలిపటాలు ఎగిరివేయడం, బాలికలచే రంగురంగుల ముగ్గులు పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. తర్వాత వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. తదుపరి కరస్పాండెంట్ సంక్రాంతి సంబరాలు ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వై ఎస్ ఆర్ ప్రజా సంకల్ప దినోత్సవం!



**అంకుశం న్యూస్ ధర్మవరం జనవరి 9:** వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు "శ్రీ వై యస్.జగన్మోహన్ రెడ్డి గారు" ప్రజాసంకల్పయాత్ర నేటితో(9వ తారీకు) ఏడు(7)సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ధర్మవరం పట్టణంలో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ "యస్ సి-యస్ టి సెల్ నాయకుల ఆధ్వర్యంలో "కేక్ కట్ చేసి" ఒకరికొకరు తినిపించుకొన్నారు,ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతు త్వరలో ప్రారంభిస్తున్న "ప్రజాసంకల్పయాత్ర" దిగ్విజయంగా కొనసాగాలని, 2029లొ ధర్మవరం నియోజకవర్గానికి "కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గారిని" యం యల్ ఎ గా గెలిపించుకొంటామణి,ఆంధ్రప్రదేశ్ కి ముఖ్యమంత్రిగా "వై యస్.జగన్మోహన్ రెడ్డి గారిని"చేసుకోవడానికి "అహర్నిశలు శ్రమిస్తామని"తెలిపారు.ఈ కార్యక్రమంలొ దేవరకొండ రమేష్, యం.చౌడప్ప,కునుతూరు గోపాల్,సుభాన్ బాషా, లింగారెడ్డి, నామాల రామాంజినేయులు, గరుడంపల్లి కిష్టయ్య,. నాయక్,వెంకటేష్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బైరెడ్డి శబరిని మర్యాద పూర్వకంగా కలిసిన ప్రముఖులు.





**అంకుశం ప్రతినిధి నంద్యా ల జనవరి 9:** నంద్యాల పట్టణం బొమ్మలసత్రం లోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో శుక్రవారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరిని నంద్యాల ప్రముఖులు మర్యాద పూర్వకంగా కలిచి 2026 నూతన ఆంగ్ల నామ శుభాకాంక్షలు తెలిపారు.



ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని మర్యాద పూర్వకంగా కలిసిన వారిలో ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన శ్రీ ప్రథమనందీశ్వర దేవస్థానం పాలక మండలి చైర్మన్ సి. వెంకట చలం బాబు, పాలకమండలి సభ్యులు, శ్రీశైల దేవస్థానం పాలకమండలి డైరెక్టర్ జిల్లెల్ల శ్రీదేవి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి. జిల్లెల్ల శ్రీరాములు, నంద్యాల పార్లమెంట్ జనసేన ఇంచార్జి భవనాసి శ్రీనివాసులు ( భవనాసి వాసు), సీనియర్ న్యాయవాది, మాజీ సిపిఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. శంకరయ్య.మూలమఠం శ్రీ భీమలింగేశ్వరస్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్ పసుపులేటి నారాయణ, వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు పులి కొండన్న, నంద్యాల మార్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లికార్జున గుప్తా, ఆర్యవైశ్య సంఘం నంద్యాల జిల్లా నాయకులు భవనాసి మహేష్, మారం. వినయ్, వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు, చక్రధర్, గోస్పాడు మండల టీడీపీ కన్వీనర్ కాటంరెడ్డి తులశీశ్వరరెడ్డి, బి ఎస్ ఎన్ ఎన్ సలహా కమిటీ మెంబర్ పెరుమాళ్ళ విజయకుమార్ తదితరులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని మర్యాద పూర్వకంగా కలిసి కొన్ని సమస్యలు ఆమె దృష్టికి తెచ్చారు. వాటిని పరిష్కరిస్థానని ఆమె హామీ ఇచ్చారు.

## రాయవరంలో అనపర్తి మాజీ ఎమ్మెల్యే మూలారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు





- రాయవరంలోనల్లమిల్లి అభిమానుల సంధడే సంధడి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జనవరి 09:** మండపేట నియోజకవర్గం రాయవరంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకసభ్యులు, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ నల్లమిల్లి మూలారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరణ చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు,నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ నిమ్మల రామానాయుడు, ఎంపీలు సాన సతీష్, హరీష్, రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్,మండపేట నియోజకవర్గం శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు,అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి. ఇంకా ఈకార్యక్రమంలో అనపర్తి, మండపేట నియోజకవర్గాల కూటమి నాయకులు,



తూర్పుగోదావరి జిల్లా కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను కలిసిన ధర్మవరం భాజపా యువ నాయకుడు రామకృష్ణారెడ్డి.

**అంకుశం న్యూస్ ధర్మవరం జనవరి 9:** ధర్మవరం భాజపా యువ నాయకుడు రామకృష్ణారెడ్డి న్యూఢిల్లీలోని భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యాలయంలో బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నితిన్ నవీన్ జీ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారు నూతన ఆంగ్ల సంవత్సరారంభంతో పాటు భాజపా పార్టీకి సంబంధించిన నూతన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ



సందర్భంగా హిందూ ఫిలాసఫీ పుస్తకంతో పాటు హైందవజాతిని ఆధ్యాత్మిక సాధనతో మేల్కొల్పిన యువకిశోరం స్వామి వివేకానంద చిత్రపటాన్ని నితిన్ నవీన్ జీకి బహూకరించారు. ఈ సందర్భంగా నితిన్ నవీన్ జీ మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం శ్రమించాలని, కష్టపడే తత్వమే వ్యక్తిని పార్టీని ఉన్నతంగా ఎదగనిస్తుందని తెలిపారు. నితిన్ నవీన్ జీపై పార్టీని మరింత ఉన్నత శిఖరాలకు నడిపించాలని ఆకాంక్షిస్తూ రామకృష్ణారెడ్డి తన శుభాకాంక్షలను తెలియజేశారు.

# అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి గారి కార్యాలయం

- అనపర్తిలో కూటమి అరాచక పాలనవల్ల కార్యకర్తలకు ఇన్సూరెన్స్ కల్పించి భరోసా ఇవ్వాలి–మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి
- వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థాయి సంస్థాగత నిర్మాణ సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి
- వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థాయి సంస్థాగత నిర్మాణ సమావేశంలో పాల్గొన్న అనపర్తి మాజీ శాసనసభ్యులు
- అనపర్తి నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వ అరాచక పాలనపై తీవ్ర విమర్శలు
- వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని సూచన
- పార్టీ కార్యకర్తలకు పూర్తి భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని స్పష్టం





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జనవరి 09:** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, తూర్పుగోదావరి జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అధ్యక్షతన దివాన్ చెరువులోని డీవీబీ రాజు కల్యాణ మండపంలో తూర్పుగోదావరి జిల్లా స్థాయి పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనపర్తి నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వ అరాచక పాలన ఏ స్థాయిలో కొనసాగుతోందో ప్రజలంతా ప్రత్యక్షంగా చూస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు. ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న ప్రతి సందర్భంలో జక్కంపూడి రాజా, వేణు తనకు పూర్తి స్థాయిలో వెన్నుదన్నుగా నిలిచారని, తనలోని రెండో కోణాన్ని మరింత బలపరిచారని డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. కూటమి పాలనలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై దాడులు పెరిగాయని, కొన్ని ఘటనల్లో పార్టీకి చెందిన కార్యకర్తలు ప్రాణాలు కూడా కోల్పోయిన పరిస్థితి తీవ్ర ఆవేదన కలిగించేదిగా ఉందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పార్టీ కార్యకర్తలకు భద్రత కల్పించడం అత్యవసరమని, అందుకోసం వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

పార్టీ తరుపున కార్యకర్తలకు పూర్తి భరోసా ఇచ్చి, పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త ధైర్యంగా ముందుకు సాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి పిలుపునిచ్చారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలి

- ఆకట్టుకునే అభివృద్ధి శకటాలు, ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేయాలి
- ముందస్తు ఏర్పాట్లలో కేటాయించిన విధులను బాధ్యతగా పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్




**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, జనవరి 09 :** ఈ నెల 26న నిర్వహించనున్న 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లను పటిష్టంగా పూర్తి చేయాలని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, పరేడ్ మైదానంలో చేపట్టాల్సిన సన్నాహకాలపై శుక్రవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్‌తో కలిసి జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.


ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకావిష్కరణ, వేదిక ఏర్పాట్లు, అలంకరణ పనులను సుందరంగా చేపట్టాలని సూచించారు. పరేడ్ మైదానంలో బారికేడింగ్, వైట్‌వాష్ తదితర పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆర్ & బి అధికారులను ఆదేశించారు. వేడుకలకు హాజరయ్యే ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులు, ప్రత్యేక అతిథులను గౌరవప్రదంగా ఆహ్వానించాలని తెలిపారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని పుట్టపర్తి మునిసిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఆహ్వాన పత్రికలు, ప్రోటోకాల్ అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డిఆర్ఓ కు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల్లో జిల్లాలో సాధించిన ప్రగతిని ప్రతిబింబించేలా శకటాలు, ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేయాలని డిఆర్డీఏ, డ్వామా, వ్యవసాయ అనుబంధ శాఖలు, ఏపీఎంఐపీ, జల వనరుల శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దేశభక్తిని చాటే విధంగా ఆకట్టుకునే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, వేడుకల సందర్భంగా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీడిసిఎల్ అధికారులను ఆదేశించారు. ఆయా శాఖల్లో విశిష్ట సేవలు అందించిన అధికారులు, సిబ్బంది, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించేందుకు ప్రతిపాదిత జాబితాను నిర్ణీత గడువు లోపు సమర్పించాలని తెలిపారు. జాతీయ పతాకావిష్కరణ అనంతరం పోలీసుల మార్చ్‌ఫాస్ట్‌లో ఎన్సీసీ కేడెట్లను భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు పూర్తి చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ మాట్లాడుతూ, జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని పోలీస్ శాఖ తరపున చేపట్టాల్సిన అన్ని భద్రతా, పరేడ్ ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేస్తామని తెలిపారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్, జిల్లా రెవెన్యూ అధికారి సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీవో సువర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జిల్లాలో పరిటాల శ్రీరామ్ కు జన నీరాజనం







- జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు హాజరైన శ్రీరామ్
- ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), నెట్టెం రఘురామ్ తో కలిసి విగ్రహావిష్కరణ
- హెలీకాప్టర్ తో పూల వర్షం కురిపిస్తూ అభిమానం చాటుకున్న నేతలు
- కార్లు, బైక్ ర్యాలీలతో సందడి వాతావరణం

**అంకుశం న్యూస్ విజయవాడ జనవరి 9:** ఎన్టీఆర్ జిల్లా పర్యటనలో ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ కు అభిమానులు నీరాజనాలు పలికారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో వత్సవాయి మండలం దబ్బాకుపల్లిలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానం మేరకు పరిటాల శ్రీరామ్ హాజరయ్యారు. ముందుగా శ్రీరామ్ కు చిలకల్లు టోల్గేట్ దగ్గర నుంచే భారీ స్వాగతాలు కనిపించాయి. కార్లు, ద్విచక్ర వాహనాల ర్యాలీతో భారీ జన సందోహం కనిపించింది. జగ్గయ్యపేటలో పాటిబండ్ల ప్రభాకర్ నివాసంలో అభిమానులు, శ్రేయోభిలాషులు, మహిళలతో సమావేశమై అక్కడే అల్పాహారం చేశారు. అక్కడి నుంచి ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) నివాసానికి వెళ్లగా.. వేలాది మంది అభిమానులు, కార్యకర్తలు ఆయన వెంట తరలివచ్చారు. ఎమ్మెల్యేతో పాటు ఆయన కుటుంబసభ్యులు శ్రీరామ్ కు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ సాగింది. ఎమ్మెల్యే రాజగోపాల్ (తాతయ్య), నెట్టెం రఘురామ్ తో కలసి టి.డి.జనార్దన్ స్వగ్రామం లింగాలకు వెళ్లారు. అక్కడ ఎన్టీఆర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మక్కపేటలో కూడా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ముందుకు సాగారు. విజయవాడ – హైదరాబాద్ జాతీయ రహదారిలోని చిల్లకల్లు సెంటర్ లో వడ్డే ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేయగా.. అక్కడ అభిమానులు హెలికాప్టర్ నుంచి పూల వర్షం కురిపించారు. ర్యాలీ మొదలైనప్పటి నుంచి వేలాది మంది శ్రీరామ్ వెంట కదిలారు. ఎక్కడ చూసినా జై ఎన్టీఆర్, జై చంద్రబాబు, జై లోకేష్, జై పరిటాల, జై శ్రీరామ్ అన్న నినాదాలు వినిపించాయి. ఆ తర్వాత భారీగా తరలివచ్చిన అభిమానులు, నాయకులు, కార్యకర్తలతో కలసి భారీ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అక్కడ హెలికాప్టర్ తో పూల వర్షం కురిపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీరామ్ మాట్లాడుతూ జగ్గయ్య పేటలో మీరు చూపించిన అభిమానాన్ని జీవితాంతం గుర్తు పెట్టుకుంటానని అన్నారు. రాష్ట్ర భవిష్యత్ లో, యువత భవిష్యత్ లో మార్పుకు నాంది పలికిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఆరోజు రాష్ట్రంలో ఉన్న పరిస్థితుల నుంచి పుట్టిన నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. శ్రీరాముడు అయోధ్య నుంచి అరణ్యంలోకి వచ్చాకనే దేవుడయ్యాడన్నారు. దేవుడు ఎలా ఉంటారో తెలియని వారికి తన సినిమాల ద్వారా ఎన్టీఆర్ చూపించారన్నారు. అలాగే ఆయన ప్రజల్లోకి వచ్చి నిజమైన దేవుడయ్యారన్నారు. ఆయన ప్రజా జీవితంలోకి రాగానే.. ఎన్నో ఆటంకాలు సృష్టించారన్నారు. కుల్లు, కుతంత్రాలు తెలియని వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఆ లక్షణాలు బాలక్రిష్ణ రూపంలో కనిపిస్తుందన్నారు. ఎన్నో మాటలు, నిందలు పడ్డారని అయినా ఏ సమస్య వచ్చినా అనుభవంగా భావించి ముందుకెళ్లారని అన్నారు. నందమూరి తారకరామరావు అమ్ములపొదిలో అనుభవాలు మాత్రమే ఉంటాయనుకుంటే పొరపాటని.. అందులో పరిటాల రవి లాంటి బ్రహ్మాస్త్రాలు కూడా ఉన్నాయన్నారు. పరిటాల రవికి రాజకీయ భిక్ష పెట్టడమే కాదు.. ప్రాణ భిక్ష కూడా పెట్టారన్నారు. పరిటాల రవి ఎన్టీఆర్ ను తన తండ్రిగా భావించి.. చివరి వరకు నిలబడ్డారన్నారు. ఆ రోజు పరిటాల రవి ప్రాణం కాపాడి మా కుటుంబానికి మాత్రమే మేలు చేయలేదని.. ప్రజల కోసం మా ప్రాంతాన్నే కాపాడారన్నారు. పరిటాల రవికి ప్రాణం పోసి.. అనంతపురం జిల్లాను కాపాడుకున్నారన్నారు. పేదవాడికి కష్టం ఉందంటే వినిపించే పేరు ఎన్టీఆర్ అన్నారు. ఆరోజు రాష్ట్రంలో ప్రజల్లో ఉన్న రక్తానికి వేడి తగ్గిన సమయంలో ఎన్టీఆర్ ఒక ఉత్తేజాన్ని నింపారన్నారు. 1983 జనవరి 9వ తేది రాష్ట్రానికి పట్టిన దరిద్రాన్ని పారద్రోలిన రోజన్నారు. ఆ రోజు ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా సంతకం చేసి.. ఉమ్మడి రాష్ట్ర దిశ, దశను మార్చారన్నారు. ఆ తర్వాత గత ఐదేళ్లలో అప్పటి పరిస్థితులు కనిపించాయన్నారు. రాష్ట్రంలో జరిగిన అరాచకపాలన చూసి మమ్మల్ని కాపాడే వారు లేరా అని భయపడుతూ, ఆందోళనతో ప్రజలు బ్రతికారన్నారు. ఇలాంటి సమయంలో ప్రజల నుంచి వచ్చిన నాయకుడే నారా లోకేష్ అన్నారు. యువగళం అనేది పాదయాత్ర కాదు.. అది ఒక తిరుగుబాటు అన్నారు. ఎన్టీఆర్ ఆ రోజు ప్రజల రక్తంలో ఎలా వేడి పుట్టించారో.. అలాగే యువగళంతో లోకేష్ ప్రజల్ని ముందుకొచ్చేలా చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి నారా లోకేష్ రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకొచ్చారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి వైపు నడిపిస్తున్నారన్నారు. రాష్ట్రంలో మరోసారి గత పరిస్థితులు రాకుండా నారా లోకేష్ నాయకత్వంలో మనం ముందుకు నడుద్దామని శ్రీరామ్ పిలుపునిచ్చారు....

## తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ గారిని కలిసిన అనంతపురం జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు శ్రీధర్ చౌదరి




**అంకుశం న్యూస్ అనంతపురం జనవరి 9:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ గారిని అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షుడు పూల నాగరాజు గారు భేటీ అయ్యారు. విజయవాడలోని ఉండవల్లి లోగల ముఖ్యమంత్రి నివాసం నందు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు గారు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారి అధ్యక్షతన జోనల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి నారా లోకేష్ గారు, జోనల్ ఇన్చార్జులు, తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. అనంతపురం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పూల నాగరాజు గారు, శ్రీధర్ చౌదరి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్ గారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ బలోపేతంపై నూతన పార్లమెంట్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు దిశా నిర్దేశం చేశారు. ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ ఆదేశాలను, అజెండాలను పాటించాలని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీ విజయం సాధించాలని సూచించారు. అనంతరం అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పూల నాగరాజు గారు, శ్రీధర్ చౌదరి గారు మంత్రి నారా లోకేష్ గారితో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. తమకు ఇలా తెలుగుదేశం పార్టీ బాధ్యతలు అప్పగించిన నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నారా లోకేష్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. వారిని నారా లోకేష్ గారు అభినందించారు. అనంతపురం జిల్లాలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం చేయాలని ఆయన వారికి సూచించారు.

## వెంకటాపురంతన వ్యవసాయక్షేత్రం నుంచి కందిని మార్కెట్ కు తరలించిన ఎమ్మెల్యే

సొంత వ్యవసాయం క్షేత్రంలో కంది దిగుబడులకు పూజలు





**అంకుశం న్యూస్ అనంతపురం జనవరి 9:** ఎమ్మెల్యే సునీత రామగిరి మండలం వెంకటాపురంలోని తన సొంత వ్యవసాయ క్షేత్రానికి వెళ్లారు. అక్కడ కందిపంటను కోసి మార్కెట్ కు తరలించేందుకు సిద్ధంగా ఉంచగా పూజలు నిర్వహించి మార్కెట్ కు తరలించారు. కందిపంటలో ఈసారి ఆశించిన మేర దిగుబడులు వచ్చాయని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల్ని రైతులు వినియోగించుకొని వారు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు పొందాలని సూచించారు...

## గాజాలో పాక్ సైన్యం వద్దు... నమ్మకం లేని దేశాలతో పనిచేయలేం

గాజాలో శాంతిని పర్యవేక్షించేందుకు ఉద్దేశించిన అంతర్జాతీయ బలగాల్లో పాకిస్థాన్ సైన్యాన్ని కూడా చేర్చాలన్న ప్రతిపాదనను ఇజ్రాయెల్ తీవ్రంగా వ్యతిరేకించింది. తాము విశ్వసించని, సరైన దౌత్య సంబంధాలు లేని దేశాలతో కలిసి పనిచేయలేమని స్పష్టం చేసింది. అమెరికా ప్రతిపాదించిన ఇంటర్నేషనల్ స్టెబిలైజేషన్ ఫోర్స్‌లో పాకిస్థాన్ సైన్యాన్ని కూడా భాగం చేయాలని వాషింగ్టన్ భావిస్తున్న నేపథ్యంలో ఇజ్రాయెల్ ఈ మేరకు తన అధికారిక వైఖరిని వెల్లడించింది. భారత్‌లో ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ ఎన్డీటీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాలను వెల్లడించారు. "మేము నమ్మకంగల దేశాలతోనే కలిసి పనిచేయగలం. పాకిస్థాన్‌తో మాకు అలాంటి సంబం ధాలు లేవు" అని ఆయన తేల్చిచెప్పారు. పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే లష్కర్–ఏ–తోయిబా, జైష్–ఏ–మహమ్మద్ వంటి ఉగ్రవాద సంస్థలతో హమాస్‌కు సంబంధాలు బలపడుతున్నాయని ఇజ్రాయెల్ ఆందోళన వ్యక్తం చేసింది. గత మూడేళ్లుగా హమాస్ సీనియర్ కమాండర్ నజీ జహీర్ తరచూ పాకిస్థాన్‌లో పర్యటించి ఆయా సంస్థల ప్రతినిధులతో సమావేశమవుతున్నట్లు తమ వద్ద ఇంటెలిజెన్స్ సమాచారం ఉందని అజార్ పేర్కొన్నారు. గాజాలో ఎలాంటి రాజకీయ పరిష్కారం లేదా పునర్నిర్మాణం చేపట్టాలన్నా ముందుగా హమాస్‌ను పూర్తిగా నిర్మూలించడం తప్పనిసరి అని ఇజ్రాయెల్ గట్టిగా చెబుతోంది. హమాస్ ఉనికిలో ఉండగా శాంతి పరిరక్షణ దళాలను పంపడంలో అర్థం లేదని, హమాస్‌తో పోరాడటానికి చాలా దేశాలు సిద్ధంగా లేవని ఆయన గుర్తుచేశారు. ఈ అంశంపై ఇజ్రాయెల్ ఇంత బహిరంగంగా, అధికారికంగా స్పందించడం ఇదే మొదటిసారి.

## మోదీ ఫోన్ చేయలేదన్న అమెరికా వ్యాఖ్యలపై స్పందించిన భారత్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ప్రధాని మోదీ ఫోన్ చేయకపోవడం వల్లే భారత్‌తో వాణిజ్య ఒప్పందం కుదరలేదన్న అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్ వ్యాఖ్యలపై భారత్ స్పందించింది. లుట్నిక్ వ్యాఖ్యలను భారత్ తప్పుబట్టింది. ఇరుదేశాలకు సంబంధించి వివిధ అంశాల్లో గత సంవత్సరం ప్రధాని మోదీ, ట్రంప్ ఎనిమిదిసార్లు ఫోన్‌లో సంభాషించుకున్నారని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలపై అమెరికా అదనపు ఆంక్షలు విధించే బిల్లుపై తమకు అవగాహన ఉందని, ఈ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నామని తెలిపింది. అమెరికా వాణిజ్య శాఖ మంత్రి చేసిన వ్యాఖ్యలను చూశామని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ అన్నారు. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చించేందుకు గత సంవత్సరం ఫిబ్రవరి 13 నాటికే ఇరుదేశాలు కట్టుబడి ఉన్నాయని అన్నారు. నాటి నుంచి పరస్పర ప్రయోజనం చేకూరే వాణిజ్య ఒప్పందం కోసం ఇరుపక్షాలు పలుమార్లు సంప్రదింపులు జరిపాయని తెలిపారు. వీటికి సంబంధించి అమెరికా మంత్రి వ్యాఖ్యల్లో స్పష్టత కనిపించలేదని అన్నారు. పలుమార్లు ఒప్పందానికి దగ్గరగా వచ్చామని, ఇప్పటికీ దీనిపై ముందుకు వెళ్లడానికి ఆసక్తిగా ఉన్నామని అన్నారు.

## దేశంలో ఆందోళనలు... ట్రంప్‌పై ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ తీవ్ర ఆగ్రహం

ఇరాన్‌లో 13వ రోజు ప్రభుత్వ వ్యతిరేక అల్లర్లు కొనసాగుతున్న వేళ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ఉద్దేశించి ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇతర దేశాలకు సూచనలు చేసే ముందు సొంత దేశంపై దృష్టి సారించాలని హితవు పలికారు. దేశంలోని ఆందోళనకారులకు సైతం ఆయన హెచ్చరిక జారీ చేశారు. ఈ మేరకు ఆయన ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. విదేశీ శక్తుల చేతుల్లో కీలుబొమ్మల్లా వ్యవహరించే వారిని సహించే ప్రసక్తి లేదని ఆయన స్పష్టం చేశారు. ఇతర దేశాధ్యక్షుడిని సంతోషపెట్టేందుకు సొంత వీధులను నాశనం చేసుకుంటున్నారని ఇరాన్ ఆందోళనకారులను ఉద్దేశించి అన్నారు. సొంత దేశంలో అశాంతిని రగిలించేందుకు పాశ్చాత్య శక్తులకు కొందరు వంత పాడుతున్నారని ఆయన విమర్శించారు. ప్రవాసంలో తలదాచుకున్న యువరాజు రెజా పహ్లావి ఇచ్చిన పిలుపు మేరకు ఇరాన్‌లో ఆందోళనకారులు పెద్ద ఎత్తున రోడ్ల పైకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారు. దేశంలో ఇంటర్నెట్, టెలిఫోన్ సేవలు నిలిపివేసినప్పటికీ ఆందోళనకారులు పెద్ద సంఖ్యలో